# చాకిరి

## బుద్ధవరపు శ్రీనివాసరావు

నాన్నగారు భోంచేసి వంటింట్లో నుంచి 'శ్రీను' అని కేకేస్తూ హాల్లోకి వచ్చారు. అప్పటికే మా భోజనాలయాయి. నేను భోంచేసి సరాసరి హాల్లోకి వచ్చాను. టేబిలు ముందు కూర్చుని హెడ్ ఫోనుబాగు చేయడంలో నిమగ్నుణ్ణయ్యాను.

నాన్నగారు పొగాకు తొడమీద పెట్టుకొని చేత్తో రాస్తూ చుట్ట నిర్మించడంలో నిమగ్నులయారు.

'ఓకేయ్ గోపీ!' అని పిల్చారు చుట్ట చుట్టడం పూర్తయాక. నేను హెడ్ ఫోను చెవికి తగిలించుకున్నాను కొబట్టి నాకు వినబడలేదు.

'నిన్నేరా గోపీ' అని పిల్చారాయన తిరిగి. నాకు ఈసారి అస్పష్టంగా వినబడింది.

'ఏం కావాలండీ నాన్నగారు' అన్నా అని తగిలించుకున్న హెడ్ ఫోను తీసేస్తూ

'నీతో వచ్చిన ఖర్మం ఇదేరా. ఇంట్లో నిక్షేపమయిన రేడియో వుండగా దాంతో చస్తావేమిటి. అగ్గిపెట్టిలా తగలెయ్యి' అని అన్నారాయన కోపంగా.

అప్పటికే అమ్మ పనంతా పూర్తి చేసుకొని హాల్లోకి వచ్చింది. వంటిల్లు చీకటిగా వుంది ఒక నిమిషంసేపు 'స్విచ్'కోసం దేవులాడి అఖరికి వెలిగించి, మరో రెండు నిమిషాల్లో 'అగ్గిపెట్టె' అన్వేషణ ముగించి వచ్చి అందించాను నాన్నకి.

అయిదునిమిషాలు నిశ్శబ్దం ఆవరించింది.

'కాఫీ లేదే' అని ప్రశ్నించారు నాన్నగారు అమ్మని.

"ఏమోనండి నాకేం తెలుసు. వాళ్ళేమయినా నాతో చెప్తారా. సాయంత్రం ఆఫీసునుండి రావడం కాఫీ ఫలహారాలు సేవించడం. తర్వాత ముస్తాబయి ఊరిమీద షికారికి వెళ్తారు. అయినా వీళ్ళకి చాకిరీ చేసేసరికి నా తలప్రాణం తోకకివస్తోంది." అని సమాధానమిచ్చింది అమ్మ.

"తొమ్మిదయింది ఇంకా రాలేదు. ఎక్కడికెళ్ళాడో గోపీతో వీడున్నా చెప్పాడేమో కనుక్కో"

'ఒరే: గోపీ అన్న యెక్కడికెళ్ళాడురా' అని అడిగింది

హైద్రాబాదు రేడియో స్టేషనునుండి నాటికను హెడ్ ఫోనులోకి తెప్పించాలని ప్రయత్నిస్తున్నాను నేను.

అప్పటికే ఆగ్నేయాస్త్రం దూసుకొచ్చింది నా చెవిలోకి.

'ఏమిటే అమ్మా' అన్నా హెడ్ ఫోను తీస్తూ.

'ఇంట్లో రేడియో వుండగా దాంతో పడి చస్తావెందుకు, ఏం వినిపిస్తుందిరా నీకు దాంట్లోకి?'

"ఇంతకీ ఎందుకు పిలిచావు' అని ప్రశ్నించా కోపంగా.

'బాగుంది వరస. రేపు పెళ్ళయితే కాపరం ఎలాచేస్తావో మరి. ఊ అంటే కోపం. 'ఆ' అంటే అపరాధం. ఇలా అయితే ఎలా చావాలి నీతో'

నాకు చిర్రెత్తుకొచ్చింది. నేనింకా అవివాహితుణ్ణి. అప్పుడే కాపరం గొడవ.

'అమ్మా! నాకింకా పెళ్ళవలేదు. సంసారం గొడవ అప్పుడేఎత్తావు. అప్పటి మాట ఇప్పుడెందుకు. అసలు అడిగిందేమిటంటే నీవేమో అనవసరంగా గొడవ చేస్తావు'

'చూశారుటండీ వరస. నేనట అనవసరంగా గొడవ చేస్తున్నానట' అంది అమ్మ నాన్నతో. చుట్టతో ధూమాలు నిర్మిస్తున్న నాన్న పరాకుగా 'పోనీలెద్దూ ఎందుకొచ్చిన అనవసరపుగొడవ' అన్నారు.

అమ్మ కోపావధానికి లేచింది.

'మరి బాగుందండీ. మీరే అంటున్నారు అనవసరపుగొడవని. సరే ఇంకేం తండ్రీ కొడుకు లేకమయారు. నేనెలాపోతేమీక్షేమం. అసలు నా విషయం ఎవరైనా పట్టించుకుంటేనా. పొద్దున లేచింది లగాయితు రాత్రి పదింటివరకూ బండెడుచాకిరీ. అసలే పనితో సతమతమౌతున్న నాకు తీరిక ఏదుస్తేగా. ఇంతకీ వాడెక్కడి కెళ్ళాడని అడుగుతే ఇంత గొడవయింది. అయినా నా కెందుకులెండి" అని ముగించింది అమ్మ కోపాన్ని దిగమింగుతూ.

చుట్ట నిషాలో వున్న నాన్నగారు 'పని మనిషి వుందికదే. నీకేం ఖర్మం బండెడు చాకిరిచేయడానికి?' అన్నారు.

'మీకేం తెలుసు దాని విషయం. దాని మొహం. దానిపని తగలడ. అంట్లు తోముతుంది రెండుగంటలసేపు. తీరా చూస్తే ఎక్కడి జిడ్డు అక్కడే. తిరిగి నేను తోమాలి. ఇల్లుతుడిస్తే ఎక్కడిచెత్త అక్కడే'

అమ్మ మాట్లాడితే ఒక ఫర్లాంగు దూరమయినా వినిపిస్తుంది అలాంటప్పుడు నా అవస్థ ఏమని చెప్పను. అప్పుడు నా హెడ్ ఫోనులో ప్రసారమయే నాటకం బదులు అమ్మగారి ఉపన్యాసం ప్రసారం అవుతుంది.

"అంతగట్టిగా అరుస్తావెందుకే అమ్మా!" అన్నాను నేను కోపంగా.

"చూశారటండీ వీడి మాటలు"

నాన్న చుట్టని అవతలపారేస్తూ "ఉన్నది చెప్పాడు. వాడిమీద పడతావెందుకు" అన్నారు.

అమ్మ మొఖం కోపంతో ఎర్రబారింది.

నాన్న తిరిగి అన్నారు. "చూడు నీవు నిజంగా నోరు పారేసుకుంటున్నావు. ఎవరన్నా వింటే, నిజంగా నువ్ మైక్ లేకుండా ధారాళంగా ఉపన్యసించగలవ్"

ఈమాటలు అమ్మ హృదయంలో ప్రజ్వరిల్లుతున్న అగ్నిలో ఆజ్యం పోసినంత పనయింది. అమ్మ ప్లేటు మార్చింది.

"చూడండీ నేను ఇంతమందికి వండి వార్చలేను. అంతా పెళ్ళెప్పుడు కొడుక్కి అని వేధిస్తున్నారు. వీడో కోడల్ని తెస్తే ఇద్దరం పంచుకుపోగలం. నా మాట విని అది కాస్తా అయిందనిపించండి" అంది అమ్మ.

"వేధిస్తే వేధించనీ. సమయం రావాలి" అన్నారు నాన్న.

"ఏమన్నా మీతో చిక్కే" అంది అమ్మ. కళ్ళనుండి కన్నీరు రాకపోయినా కొంగుతో కళ్ళని తుడుచుకుంటూ.

నాన్నగారి హృదయం మంచుగడ్డలా కరిగిపోయింది.

'ఛీ! ఈమాత్రానికే ఇంత బాధపడతావెందుకూ.' అన్నారు నాన్న.

'నేనింక భరించలేను ఈ చాకిరీ. ఏమైనా ఈయేడు వాడి పెళ్ళవాలి' అంది అమ్మ.

'ఆరు మూరైనా, మూడు ఆరైనా అంతే నంటావా అమ్మా?' అడిగా నేను.

# ★ చాకిరి ★

'ఆఁ' అంది నా కేసి చురచుర చూస్తూ. ఇంతలో గొడవంతా నా మీదికి కొచ్చిపడ్డట్టు

'అన్నయ్య ఎక్కడికెళ్ళాడురా ఇంతకీ' అన్నారు నాన్న

'సినిమాకెళ్ళాడు' అని సమాధానమిచ్చాను.

'సరే ప్రారంభించండి పెళ్ళి ప్రయత్నాలు' అంది అమ్మ, విజయసూచకమైన నవ్వుతో

"నువ్వే వీరమ్మ రత్తమ్మగారు మా అబ్బాయికి పిల్లని చూడండి అనిగాని లేకపోతే 'వెంకటరాయ్ పిన్నిగారు మా అబ్బాయికిచ్చి సంబంధం చూడండి' అనో అడగాలి అప్పుడు మీ ఫ్రెండ్సు తెస్తారెన్నో సంబంధాలు" అన్నా నవ్వుతూ నేను

ఈసారి అమ్మకి కోపం వచ్చింది కాని అప్రయత్నంగా నవ్వేసింది

'ఏదో నా ఆరాటం కోడలువస్తే సగం బరువు దిగుతుంది ఏదో వాడిని ఒప్పించాలి పెళ్ళి త్వరలో అయితే బాగుంటుంది' అంది అమ్మ

సినిమానుంచి అప్పుడే వచ్చిన అన్నయ్య 'ఎవరిపెళ్ళి' అని ప్రశ్నించాడు నేను అన్నా 'నీపెళ్ళే' అని

'నా పెళ్ళా ఇంత తొందరెందుకూ' అన్నాడు ఆముదం తాగినవాడిలా

'నేను మీకు చాకిరీ చేయలేను ఏదో కోడలువస్తే బరువు దిగుతుంది. అందుకనే నేను చెప్తున్నా పెళ్ళిచేసుకోమని' అంది అమ్మ

'సరే మీ ఇష్టం' అన్నాడు అన్నయ్య

"సినిమా ఎలాగవుందిరా" అని అడిగా నేను

మా అన్నయ్యకి సినిమాపిచ్చి ఎక్కువ

'చిత్రానికేం బాగా నేవుంది' అని అన్నాడు మేజోళ్ళు తీసేస్తూ

* * *

సంబంధాలొచ్చాయి నాన్నకి అమ్మకి నచ్చితే మాకు నచ్చేవికావు. మాకు నచ్చితే వాళ్ళు చెడగొట్టేవారు

ఆఖరికి ఓ సంబంధం అందరికీ నచ్చింది.

(49-వ పేజీ చూడండి)



సహజీవులు ఫొటో డి. రామలింగేశ్వరరావు

[చాంగ్, అతని భార్య ఒకరి నొకరు చూస్తూ మెదలకుండా ఉంటారు.]

చాంగ్ : మనం వంటపనికి ఫూను కుందాం పద.

భార్య : ఆ పని నేను చేస్తాను. మీరు విశ్రాంతి తీసుకోండి

[ఆమె కూరలు తరుగుతుంటే అతను ఆమెను చూస్తూంటాడు ఏదైనా పని చేయాలని అనుకొంటాడు. చీపురు తీసికొని నేల ఊడుస్తుంటాడు.]

భార్య : (టేబుల్ శుభ్రం చేస్తుంటే ఒక డిజయిన్ (డ్రాయింగు తీసి అతనికి చూపి) ఈ కాగితాన్ని ఏమి చేయమంటారు?

చాంగ్ : డ్రాయరులో ఉంచు - ఉంచు తొవుకదూ? (పసివాడు ఏడుస్తుంటాడు చాంగ్ వాడి దగ్గరకు పరుగెత్తుతాడు) అః బాబు! మేలుకొన్నావా? నాన్న ఎత్తు కుంటాడు గా నిన్ను - (పసుదాయినట్లు బిడ్డను ఎత్తుకొంటాడు)

భార్య (చాంగ్ దగ్గరకెళ్లి) అబ్బాయిని యిలా యివ్వండి

చాంగ్, వద్దు! వద్దు!! నేనిప్పుడు చేసే పనీ లేదు గా - అబ్బాయిని కాసేపు ఎత్తుకుంటాను. (పిల్లాడిని బుజ్జగిస్తుంటాడు)

(తెర) ★

# చాకిరి

(20-వ పేజీ తరువాయి)

అమ్మాయి పేరు విమల. ఇంటర్ ప్యాసయింది. వాజాకయిన మనిషి మితభాషిణి. ముహూర్తం నిశ్చయమయింది

పెళ్లయింది కూడా—వదిన కూడా వచ్చింది ఇరుగుపొరుగుల రాక హెచ్చింది. వాళ్ల హాస్యాలు మా వదినకి సరిపడలేదు.

ఒకరోజు నాతో అంది

"చూడవోయ్ వీళ్ళు వీళ్ల హాస్యాలు చూస్తే నాకు ఒళ్లు మండుతుంది నన్నంతా వాళ్లు 'ఎగ్జిబిషను'లో మృగాన్ని చూచినట్టు చూస్తున్నారు అయినా వీళ్లతో వస్తున్నాం. ఒకావిడ అంటుంది 'ఎంత చదివేవని' 'ఇంటరని' చెప్పా 'మా వాడు అదే చదువుతున్నాడు. అయినా ఈకాలపు ఆడవాళ్లతో వేగలేక చస్తున్నాం. ఎందుకమ్మా యింతింత చదువులు చాకలిపద్దు వ్రాయడం వస్తే చాలు కదా. ఎంత చదివినా కుండలే గతి మనకి' అంటుంది. మరొక నారీమణి 'వంట చేతనవునా' అంటుంది. చూడవోయ్ గోప్! నేను చదువుకున్న దానిని. నాకు వంట రాదు. వంటంటే తలనొప్పి. ఎప్పుడూ చీపురు చేత్తో పట్టలేదు. 'ఉద్యోగం' చేయమన్నా చేస్తా కానీ ఈవంటా గింటా చేయలేను" నేనీ విషయం అమ్మతో చెప్పా.

'అయ్యో ఖర్మ వంట రాదూ. ఇంకేం నలుగురల్లో అయిగుగురయ్యాం బండెడు చాకిరీ వంట వచ్చేమో ఇద్దరం సర్దుకుపో గలం అనుకున్నా బాగానే వుంది" అంది అమ్మ

మర్నా డీవిషయం ఇరుగుపొరుగులకి తెలిసింది అంతా 'వింతమృగం'లా చూస్తున్నారు వదినని

ఏపని చెప్తామన్నా వదినకి లాభం లేదు ఒకరోజు అమ్మ వదినతో

'చూడమ్మా నేను ఈ పనితో వేగలేకుండా వున్నాను ఎదో కాస్తయినా పనిలో సహాయం చేయాలి. ఆ వంకాయలు కాస్త కోసి పెట్టమ్మా' అంది

వదినకి జాలి వేసిందికాబోలు

'సరే అత్తమ్మా నేను యిలా కూర్చోవడం బాగలేదు 'డొమెస్టిక్ సైన్సు' చదివినా బాగుండేది అంది వదిన.

వంకాయలు కోయడంమాట అటుంచి చెయ్యికోసుకుంది

గంజి వార్చడంలో కాళ్లమీద పోసుకుంది కాలంతా కాలింది ఆస్పత్రిలో నెలరోజులు గడిపాక తిరిగి వచ్చిందింటికి.

సుకుమారి అయిన తన భార్యకి ఇంత అన్యాయం జరగడం చూచి అన్నయ్య అమ్మతో 'ఇంకేపనీ దానికి చెప్పొద్దు' అని నిష్కర్షగా చెప్పేశాడు.

ఇంక అమ్మేం చేస్తుంది

'జోహుకుం' అన్నట్టు రోజూ తనపని తాను చేసుకుంటోంది అమ్మ వదినకి ఒక పని చెప్తే ఒట్టు. అయినా మా అమ్మకి బండెడుచాకిరీ తప్పలేదు పాపం. ★

# పన్నెండు గంటలు

(10-వ పేజీ తరువాయి)

తున్నది నిద్రలో మాలతి నిద్రపోతున్నదీ, కళ్లుమూసుకుని ఊరికే పడుకున్నదీ తెలియడం లేదు నెమ్మదిగా వెళ్లి లలిత దగ్గర కూర్చున్నాడు. వళ్లు పట్టుకు చూశాడు సలసల కాగిపోతున్నది మాలతిని పిలవడానికి ధైర్యం చాల్లేదు లలిత వైపు చూస్తూ కొంచెం సేపు కూర్చున్న తరువాత .మాలతి "మీరు పడుకోగూడదా దేనికి అంత ఆదుర్దాపడతారు .. తెల్లవారేటప్పటికి జ్వరం జారుతుంది .." అన్నది మాలతి తన నుద్దేశించి అమాట చెప్తున్నదని అతనికి తోచలేదు. నిద్రలో మాట్లాడుతుంటున్నదేమో .మరి

నిద్ర పరిగాపట్టడం లేదు లలితకు జ్వరం తగ్గిందేమోనని చూస్తున్నాను .. దాని విషయమై నాకేమీ ఆదుర్దా లేదు ." అని అక్కడ నుండి లేచాడు చంద్రశేఖరం

మాలతికి నవ్వొచ్చినా అనిపించింది. చంద్రశేఖరం వింత ప్రకృతి ఆమెకు తెలియంది కాదు

మళ్ళీ వెళ్ళి పడుకున్నాడన్న మాటే గాని అతనికి నిద్రపట్టలేదు తెల్లవారితే అతనికి కొంచెం ధైర్యం వచ్చేటట్లుగా ఉంది కాని తెల్లవార్డం లేదు. రాత్రి ఎనిమిది గంటలనుండీ అతని మనసు స్వాధీనం తప్పింది చిన్న చిన్న విషయాలకు ఈరకంగా బాధపడటం చంద్రశేఖరానికి అలవాటయినప్పటికీ, ఆరోజుమాత్రం అతన్ని పీల్చి పిప్పి చేస్తున్నది తనకు పైకో ఎవాలిసిన్ తెలుసును లేదు అనవసరంగా ఎందుకు ఇంతగా బాధపడ్తున్నాడో కారణం కని పెట్టడానికి ఆలోచించి విఫలుడైనాడు "నా బాతికే మీ ఇంతి .. బాధపడి . బాధ.. బాధ.. అని నా మెదడులో బొర్దు కట్టాడు భగవంతుడు ఎవరెవ ఎందించినా అనను నిందించుకున్నా తెల్లవారడం మాత్రం ఇంకా జరగలేదు నేనీ రకంగా బాధపడుతూ జీవించలేను నా జీవితానికి ఒక ఫుల్‌స్టాప్ పెట్టమని ప్రపృత్తి ఒక వరం అడుగుదామనుకున్నాడు "

ఇతన్ని ఇంకా బాధ పెట్టేగారి తెల్లవార చంద్రశేఖరం కళ్లు [illegible] ఉన్నాయి అతనిదోసమే అన్నట్టుగా తెల్లవారింది సూర్యభగవానుడికి నమస్కారం పెట్టి లేచి కూర్చున్నాడు చంద్రశేఖరం

ఆరు. ఏడు ఎనిమిది కావస్తోంది. ఏడుగంటలకు కాఫీ ఇస్తూ, "లలితకు జ్వరం కొంచెం జారింది " అన్నది మాలతి శేఖరం ఏమీ మాట్లాడలేదు " తగ్గక ఏం చేస్తుంది నీవంత ఆదుర్దాపడటం ఎందుకు " అన్నాడు.

"ఈపూట కూడా దానికి అన్నం పెట్టకుండా ఉంటే సాయంకాలానికి పూర్తిగా తగ్గిపోతుంది" అన్నది మాలతి

....ఎనిమిది గంటలయింది లలిత దగ్గరకు వచ్చి "నాన్నగారూ. నాకు జ్వరం తగ్గిపోయింది మాకు దా అమ్మ అన్నం పెట్టనంటున్నది నే నివ్వాళ అన్నం తింటా. కలని కూరాం వేసింది

దాదాపు పన్నెండుగంటలు మనస్సుతో పెనుగులాడుతున్న చంద్రశేఖరం లలితను దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకున్నాడు ★

డాన్‌క్విక్ సెట్
వెల రెండురూపాయలు
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు